Space for Rough Work





Medium : TELUGU

Language : TELUGU

*Roll No.* | | | | | | | | | | | | |

## NTSE – NOVEMBER, 2014

### MENTAL ABILITY AND SCHOLASTIC APTITUDE TEST

Time : 180 Minutes

| | | |
|---|---|---|
| Mental Ability Test | : | 50 Marks |
| Language Comprehensive Test | : | 40 Marks |
| Aptitude Test | : | 90 Marks |
| **Total** | : | **180 Marks** |

***Instructions to Candidates***

Read the following instructions carefully before you answer the questions. Answers are to be SHADED on a SEPARATE OMR Answer Sheet given, with **HB Pencil**. Read the **Instructions printed on the OMR Sheet carefully before answering the question.**

1. Please write your Center Code Number and Roll Number very clearly (only one digit in one block) on the OMR Sheet as given in your admission card. Please see that no block is left unfilled and even zeros appearing in the Center Code Number are correctly transferred to the appropriate blocks on the OMR Sheet as shown in the example given in the OMR Sheet. For all the subsequent purpose your Center Code Number and Roll Number shall remain the same as given on the Admission Card.

2. The Test is in THREE PARTS. Part – I (Mental Ability) consists of 50 Questions (Q. Nos. 1 to 50), Part – II (Language Comprehensive Test) consists of 40 Questions (Q. Nos. 51 to 90) and Part – III (Aptitude Test) consists of 90 questions (Q. Nos. 91 to 180).

3. All questions carry **one** mark each.

4. Since all questions are compulsory, do not try to read through the whole question paper before beginning to answer it.

5. Begin with the first question and keep trying one question after another till you finish all three parts.

6. If you do not know the answer to any question, do not spend much time on it and pass on to next one. If time permits, you can come back to the questions which you have left in the first instance and try them again.

7. Since the time allotted to the question paper is very limited, you should make the best use of it by not spending too much time on any question.

8. A blank page is provided for rough work at the end of each part.
9. REMEMBER YOU HAVE TO SHADE ANSWERS ON A SEPARATE OMR SHEET PROVIDED.
10. Answer to each question is to be indicated by SHADING the circle having the number of the correct alternative in OMR Sheet from among the ones given for the corresponding question in the booklet.
11. Now turn to the next page and start answering the questions.
12. After the examination, you should hand over the OMR Sheet to the Invigilator of the room.
13. The candidate **need not return** this Question Paper booklet and can take it after completion of the examination. No candidate should leave the examination hall before the end of the examination.



## PART – I

## MENTAL ABILITY TEST (Q. Nos. 1 to 50)

**Max. Marks – 50**

Note : **SHADE** the correct alternatives in the OMR Answer Sheet provided, from amongst the ones given against the corresponding question in the Question Booklet. For shading the circles, use **HB Pencil.**

సూచనలు :

**ప్రశ్నలు (1 నుండి 6) :**

క్రింద ఇవ్వబడిన సంఖ్యాక్రమాల్లో ఒక సంఖ్య లోపించింది. ప్రతి ప్రశ్న క్రింద ఇవ్వబడిన 5 సమాధానాల్లో ఒకటి లోపించిన సంఖ్యకు సరిపోతుంది. సరియైన సమాధానమును గుర్తించి "Instructions" లో చెప్పినట్లుగా సూచించండి.

1. 4, 13, 31, 58, .....
   (1) 90
   (2) 85
   (3) 49
   (4) 40
   (5) 94

2. 90, 81, 74, 69, .....
   (1) 64
   (2) 66
   (3) 65
   (4) 78
   (5) 72

3. 785, 664, 543, 422, ...
   (1) 301
   (2) 201
   (3) 101
   (4) 300
   (5) 303

4. 1875, ...., 75, 15, 3
   (1) 370
   (2) 275
   (3) 380
   (4) 375
   (5) 365

5. 3, 6, 24, 192, ...
   (1) 2972
   (2) 576
   (3) 3072
   (4) 1536
   (5) 1152

6. 365, 345, 320, 290, ....
   (1) 300
   (2) 245
   (3) 255
   (4) 260
   (5) 265

సూచనలు :

**ప్రశ్నలు (7 నుండి 10)** ఈ ప్రశ్నలకు సమాధానాలు అక్షర సమ్మేళనాలను పోల్చటం ద్వారా వస్తాయి. ప్రతి ప్రశ్నలో ఉన్న నాలుగు సమ్మేళనాలలో ఒకటి లోపించినది. మొదటి రెండు సమ్మేళనాల మధ్య ఉన్న సంబంధమే 3, 4 సమ్మేళనాల మధ్య ఉంటుంది. మీ సమాధానాలను ప్రత్యామ్నాయాల నుండి ఎన్నుకొని "Instructions" లో చెప్పినట్లుగా సూచించండి.

7. PBL : NDJ : : VCR : ?
   (1) SEP
   (2) SEO
   (3) SEN
   (4) SFO
   (5) SFN

8. ACEG : BDEF : : JLNP : ?
   (1) KLNO
   (2) KMNP
   (3) LMNP
   (4) LMNO
   (5) KMNO

9. SRCA : ONDB : : TSGE : ?
(1) POHF
(2) POFH
(3) POGH
(4) POHG
(5) OPHF

10. ABCDE : CDEAB : : RSTUV : ?
(1) TUVSR
(2) SRTUV
(3) RTUVS
(4) TUVRS
(5) STUVR

సూచనలు :
ప్రశ్నలు (11 నుండి 14) :
ఈ క్రింది ప్రశ్నలలో అక్షర సముదాయాలు ఒక పద్ధతిననుసరించి పొందుపరుచబడినవి. వాటిలోని క్రమ పద్ధతిని గమనించి ప్రత్యామ్నాయాల నుండి ఖాళీలకు సరిపోయే జవాబును ఎన్నుకొని "Instructions" లో చెప్పినట్లుగా సూచించండి.

11. ACFH, BDGI, CEHJ, ....
(1) DEIK
(2) DFIK
(3) DFJK
(4) DEJK
(5) DEHJ

12. UABP, TBCO, SCDN, ....
(1) RDEN
(2) RDEO
(3) RDEM
(4) RDFM
(5) REFM

13. YXV, BCE, UTR, ....
(1) FGI
(2) FGH
(3) FHI
(4) EGI
(5) FGJ

14. LMNOP, MNOPL, NOPLM, ....
(1) PLMNO
(2) PONLM
(3) ONMLP
(4) NMLOP
(5) OPLMN

సూచనలు :
ప్రశ్నలు (15 నుండి 20) :
ఈ క్రింది ప్రశ్నలలో ఐదు పదాలు ఇవ్వబడినవి. అందులో నాలుగు పదాలు ఒక విధమైనవి. ఒక పదము మాత్రము వీటికి భిన్నమైనది. ఆ పదాన్ని గుర్తించి "Instructions"లో చెప్పినట్లుగా సూచించండి.

15. (1) కొరియా
(2) చైనా
(3) థాయ్‌లాండ్
(4) ఫిన్‌లాండ్
(5) బంగ్లాదేశ్

16. (1) లెపర్డ్ (Leopard)
(2) ఏనుగు
(3) పెద్దపులి
(4) చిరుతపులి
(5) సింహం

17. (1) చంద్రుడు
(2) భూమి
(3) శని
(4) నెప్ట్యూన్
(5) శుక్రుడు







18. (1) పోర్చుగీస్
(2) రొమేనియన్
(3) ఇటాలియన్
(4) రష్యన్
(5) పాలి

19. (1) శ్రీనివాస రామానుజన్
(2) సర్.C.V. రామన్
(3) U.R. అనంతమూర్తి
(4) U.R. రావు
(5) M.S. స్వామినాథన్

20. (1) కొయంబత్తూర్
(2) శిమోగ
(3) పటియాలా
(4) రాంచి
(5) కోజికోడ్

సూచనలు :
ప్రశ్నలు (21 నుండి 25) :
గుర్తు : : కు ఎడమవైపున ఉన్న రెండు పదాలకు ఒక విధమైన సంబంధము ఉన్నది. గుర్తు : : కు కుడివైపు కూడా అలాంటి సంబంధమే కలిగిన రెండు పదాలు ఉండాలి. వాటిలో ఒక పదమే ఇవ్వబడింది. రెండో పదాన్ని ప్రత్యామ్నాయాల నుండి గుర్తించి "Instructions" లో చెప్పినట్లుగా సూచించండి.

21. రోమ్ : ఇటలీ : : హెల్సింకీ : ?
(1) స్వీడెన్
(2) ఫిన్లాండ్
(3) లాత్వియా
(4) ఎస్టోనియా
(5) డెన్మార్క్

22. గోదాన్ : మున్షీ ప్రేమ్‌చంద్ : : ఆనంద మఠ్ : ?
(1) కె. ఎమ్. మున్షీ
(2) లోకమాన్య తిలక్
(3) బంకించంద్ర ఛటర్జీ
(4) సీతాకాంత్ మహాపాత్రా
(5) త్రిపురనేని గోపీచంద్


23. జీవ పరిణామ సిద్ధాంతం : డార్విన్ : : క్రెస్కోగ్రాఫ్ : ?
(1) S.S. భట్నాగర్
(2) రాజా రామన్న
(3) శ్రీనివాస రామానుజన్
(4) C.R. రావు
(5) జగదీశ్ చంద్ర బోస్


24. జైపూర్ : రాజస్థాన్ : : డెహ్రాడూన్ : ?
(1) జార్ఖండ్
(2) ఛత్తీస్‌గడ్
(3) మేఘాలయ
(4) మణిపూర్
(5) ఉత్తరాఖండ్


25. రాహుల్ బజాజ్ : బిజినెస్ (వ్యాపార రంగం) : : చంద్రశేఖర్ ఆజాద్ : ?
(1) స్వాతంత్ర్య సంగ్రామం
(2) సాహిత్యం
(3) సంఘ సంస్కరణ
(4) సంగీతము
(5) నాటక రంగం


సూచనలు :


ప్రశ్నలు (26 నుండి 30) వరకు గలవి క్రింది పటములపై ఆధారపడి ఉన్నవి. ప్రతి ప్రశ్నకు ఈ క్రింద ఇచ్చిన ప్రత్యామ్నాయాలలో ఏది సరిపోతుందో నిర్ధారించి "Instructions"లో చెప్పినట్లుగా సూచించండి.

(1) 

(2) 

(3) 

(4) 

(5) 

**26.** పాములు, నాగుపాము, వైపర్ (vipers ఒక విధమైన పాము)

**27.** ఏనుగులు, ఒంటెలు, ఆవులు

**28.** కిలోగ్రాము, సెంటి గ్రాము, మిల్లీ గ్రాము


**29.** ఆపిల్, పండ్లు, అలుగడ్డ (బంగాళాదుంప)

**30.** సంగీతకారులు, పియానిస్టు, గిటారిస్టు

సూచనలు :

ప్రశ్నలు (**31** నుండి **35** వరకు) :

దిగువ ఇచ్చిన పటాన్ని ఆధారంగా చేసుకుని ఈ క్రింది ప్రశ్నలకు సమాధానాలను గుర్తించి "Instructions" లో చెప్పినట్లుగా సూచించండి.




**31.** కళాకారులు, తత్త్వవేత్తలూ అయినటువంటి డాక్టర్లను సూచించే అక్షరమేది ?

(1) h
(2) e
(3) f
(4) b
(5) g

**32.** సంగీతకారులు, కళాకారులూ అయినటువంటి తత్త్వవేత్తలను సూచించే అక్షరమేది ?

(1) f
(2) i
(3) e
(4) g
(5) l







**33.** డాక్టర్లు, సంగీతకారులు, కళాకారులూ అయినటువంటి తత్త్వవేత్తలను సూచించే అక్షరమేది ?

(1) g
(2) j
(3) e
(4) f
(5) i

**34.** సంగీతకారులు, కళాకారులూ కాని కేవలం తత్త్వవేత్తలైన డాక్టర్లను సూచించే అక్షరమేది ?

(1) h
(2) j
(3) l
(4) f
(5) b

**35.** తత్త్వవేత్తలూ, సంగీతకారులూ అయినటువంటి డాక్టర్లను సూచించే అక్షరమేది ?

(1) f
(2) g
(3) j
(4) l
(5) i

సూచనలు :

ప్రశ్నలు (**36** నుండి **38**) :

HEART ను 12345 గా, DISK ను 6789 గా కోడింగ్ చేసినచో ఈ క్రింది పదాలను ఏ విధంగా కోడింగ్ చేస్తారో నిర్ధారించి సరియైన జవాబును "Instructions"లో చెప్పినట్లుగా సూచించండి.

**36.** HASTE

(1) 13852
(2) 13942
(3) 13952
(4) 13752
(5) 13762

**37.** KARATE

(1) 934351
(2) 934342
(3) 933452
(4) 914152
(5) 934352

**38.** RISK

(1) 4879
(2) 4789
(3) 4798
(4) 4869
(5) 4779

సూచనలు :

ప్రశ్నలు (**39** నుండి **42** వరకు) సాధారణ గణిత సూత్రాల పైన ఆధారపడి ఉన్నవి. వాటిలోని సమస్యలను సాధించి సరియైన సమాధానాలను "Instructions" లో చెప్పినట్లుగా సూచించండి.

**39.** $159 \div \ldots\ldots = 15900$

(1) 10.0
(2) 1.0
(3) 0.001
(4) 0.01
(5) 0.1

**40.** $(65 \div 100) \times 7$

(1) 4.55
(2) 4.05
(3) 4.5
(4) 4.65
(5) 4.75

41. $\dfrac{40+(6\times .04)}{8}$

(1) 0.503
(2) 5.3
(3) 5.003
(4) 5.13
(5) 5.03

42. $\dfrac{5x+215}{3}=4x+60$, $x=?$

(1) 3
(2) 4
(3) 5
(4) 2
(5) 0.5


సూచనలు :

ప్రశ్నలు (**43** నుండి **46** వరకు) :


ఈ క్రింది ప్రశ్నలలో నాలుగు సమస్యా పటాలున్నాయి, (a), (b), (c) మరియు (d). (d) స్థానం ఖాళీగా ఉండి ప్రశ్న గుర్తు '?' చేత సూచించబడింది. పటాలు (a), (b) ల మధ్య ఉన్న సంబంధమే పటాలు (c), (d) ల మధ్య ఉండేటట్లుగా జవాబు పటాల నుండి ఒక ప్రత్యామ్నాయాన్ని ఎన్నుకోండి. మీ జవాబును, "Instructions"లో చెప్పినట్లుగా సూచించండి.

43.

*Problem Figures*




*Answer Figures*




44.

*Problem Figures*




*Answer Figures*




45.

*Problem Figures*



*Answer Figures*











46.

*Problem Figures*



*Answer Figures*




సూచనలు :

ప్రశ్నలు (**47** నుండి **50**) :


ఈ క్రింది ప్రశ్నలలో అయిదు సమస్యా పటాలున్నవి, (a), (b), (c), (d), మరియు (e). వాటిలో ఒకటి ఖాళీగా ఉన్నది. దానిని పూరించి సిరీస్‌ను పరిపూర్ణం చేయటానికి జవాబు పటాల నుండి ఒకదానిని ఎన్నుకోండి. మీ జవాబులను "Instructions" లో చెప్పినట్లుగా సూచించండి.

47.

*Problem Figures*




*Answer Figures*




48.

*Problem Figures*




*Answer Figures*




49.

*Problem Figures*




*Answer Figures*




50.

*Problem Figures*



*Answer Figures*



Space for Rough Work



[Turn Over



## PART – II

## LANGUAGE COMPREHENSIVE TEST
(Q. Nos. 51 to 90)

Max. Marks – 40

Note :

i) **SHADE** the correct alternatives in the OMR Answer Sheet provided, from amongst the ones given against the corresponding question in the Question Booklet. For shading the circles, use **HB Pencil**.

ii) Q. No. 51 to 90 of Language Comprehensive Test contains Telugu Language along with a blank sheet for rough work.

ప్రశ్నలు **51** నుండి **56** :

సూచనలు :

కింది పేరా చదవండి. ఆ తర్వాతగల ప్రశ్నలకు సరియైన సమాధానాలను గుర్తించండి.

"తెలుగు పిల్లలిప్పుడు 'వానా వానా వల్లప్పా' అనడానికి బదులుగా 'జాక్ అండ్ జిల్ వెంట్ అప్ ది హిల్' అంటున్నారు. 'అప్పిచ్చువాడు వైద్యుడు' ఎప్పుడో వదిలేసి 'ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్' అంటున్నారు. 'ఓనమాలు' రాకపోయినా 'ఎ బి సి డి' లు నేరుస్తున్నారు. కొన్ని రాష్ట్రాల్లో పరిస్థితి ఈ విధంగా లేదు తమ భాష, తమ సంస్కృతి, వారికి దైవాలుగా కనిపిస్తున్నాయి. పరిపూర్ణంగా విరుద్ధమైన ఆధునిక నాగరికతా సంరంభంలో వాళ్ళు తమ ఉనికిని కోల్పోవడం లేదు. గాలి వీచినపుడు దీపం ఆరిపోకుండా చూచుకోవడం కొంత మందికే తెలుసు, వాళ్ళు ఇప్పుడు అత్యంత ఆధునిక, వైజ్ఞానిక పరికరాలకు కూడా సంస్కృత పదాలను కాదని తమ భాషలోని పదాలనే ఉపయోగిస్తుంటారు. అందుకు బదులుగా మనం తినే తిండికి, పీల్చేగాలికి కూడా మన ముఖం వాచిపోయినట్లు ఇతర భాషా పదాలను పట్టుకొని దేవులాడుతున్నాం. మన దీపాన్ని మనమే ఆర్పుకుంటున్నాం".

**51.** పరిపూర్ణంగా విరుద్ధమైనదని చెప్పినది

(1) ఆధునిక నాగరికతా సంరంభం

(2) గాలి వీచడం

(3) మన దీపాన్ని మనమే ఆర్పుకోవడం

(4) దేవులాడటం

**52.** 'ఓనమాలు రాకపోయినా' 'ఎ బి సి డి' లు నేరుస్తున్నది.

(1) హిందీ పిల్లలు

(2) ఇంగ్లీషు పిల్లలు

(3) తెలుగు పిల్లలు

(4) తమిళ పిల్లలు

**53.** తమ సంస్కృతి, తమ భాషవారికి దైవాలుగా కన్పిస్తున్నాయి. ఈ వాక్యంలో 'వారికి' అను మాట సూచించేది

(1) స్వరాష్ట్రం వారిని

(2) కొన్ని రాష్ట్రాల వారిని

(3) పక్క రాష్ట్రాల వారిని

(4) తెలుగు వారిని

**54.** గాలి వీచినపుడు ఆరిపోకుండా చూచుకోవాల్సింది

(1) దీపం

(2) భాష

(3) పరికరం

(4) సంస్కృతి

**55.** తినే తిండికి, పీల్చేగాలికి కూడా ఇతర భాషా పదాలను పట్టుకొన్నది

(1) అరవం వాళ్ళు

(2) సంస్కృతం వాళ్ళు

(3) అనాగరికులు

(4) తెలుగు వాళ్ళు

**56.** 'అప్పిచ్చువాడు వైద్యుడు, వానా వానా వల్లప్పా' అనుటకు బదులుగా అంటున్నది

(1) ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్ స్టార్–జాక్ అండ్ జిల్ వెంట్ అప్ ది హిల్

(2) జాక్ అండ్ జిల్ – ట్వింకిల్ ట్వింకిల్ లిటిల్‌స్టార్

(3) కమ్ కమ్ రేన్ – గొ గో సన్

(4) స్వీటీ చాక్లెట్ – స్పైసీ కర్రీ



[Turn Over

**ప్రశ్నలు 57 నుండి 62 :**

సూచనలు :

కింది పద్యం చదవండి. ఆ తర్వాతగల ప్రశ్నలకు సరియైన సమాధానాలను ఎంపిక చేయండి.

"జలములనగ్ని ఛత్రమున చండమయూఖుని దండతాడనం
బుల వృషగార్ధభంబులను బొల్పగు మత్త కరీంద్రమున్ సృణిన్
జెలగెడు రోగ మౌషధముచే విషముందగు మంత్ర యుక్తి ని
మ్ముల దగ జక్కజేయనగు మూర్ఖుని మూర్ఖత మాన్ప వచ్చునే.

**57.** ఈ పద్యంలో 'సృణి' అను మాటకు అర్థం
(1) అంకుశం
(2) చెర్నా కోల
(3) రోకలి
(4) కర్ర

**58.** చండమయూఖుని తీవ్రతను తగ్గించేది
(1) జలము
(2) ఛత్రము
(3) ఔషధం
(4) మంత్రము

**59.** ఈ పద్యంలో మాన్పుటకు శక్యము కానిదని చెప్పినది
(1) అగ్నిని చల్లార్చుట
(2) విషమును మ్రింగుట
(3) వృషగార్ధభముల మళ్ళించుట
(4) మూర్ఖుని మూర్ఖత

**60.** ఈ పద్యం చదువరులకు ఇచ్చే సందేశం
(1) నీతి
(2) విలువ
(3) మానవత
(4) మంచితనం

**61.** ఈ పద్యంలో 'చండ, మత్త, చెలగెడి' అను మాటలు
(1) క్రియలు
(2) నామవాచకాలు
(3) సర్వనామాలు
(4) విశేషణాలు

**62.** జలములతో అగ్నిని, దండతాడనంబుల వృషగార్ధభంబులను మళ్ళిస్తే విషాన్ని తగ్గించగలిగేది
(1) ఇమ్ములు
(2) మంత్రయుక్తి
(3) ఔషధము
(4) కరీంద్రము

**63.** 'పురాణపండ సూర్య ప్రకాశ దీక్షితులు' పొట్టి పేరు
(1) పురా. సూ. ప్ర. దీ.
(2) దీక్షితులు
(3) ఉషశ్రీ
(4) పురాణపండ

**64.** 'భూషణ వికాస శ్రీధర్మ పుర నివాస–దుష్టసంహార నరసింహ దురిత దూర' అను మకుటంతో శతకం రాసిన కవి
(1) శేషప్ప కవి
(2) నృసింహ కవి
(3) అజ్ఞాత కవి
(4) లక్ష్మణ కవి

**65.** 'నవయుగ కవి చక్రవర్తి' యన్న బిరుదుగలవారు
(1) తిరుమల రామచంద్ర
(2) గుఱ్ఱం జాషువా
(3) తిరుపతి వేంకటకవి
(4) బలిజేపల్లి లక్ష్మీకాంతం





**66.** దేవరకొండ బాలగంగాధర తిలక్ కూర్చిన 'అమృతం కురిసిన రాత్రి'
(1) ఒక వ్యాస సంకలనం
(2) ఒక కథా సంకలనం
(3) ఒక మినీ కవితా సంకలనం
(4) ఒక కవితా సంకలనం

**67.** నామవాచక పదానికి క్రియా పదాన్ని చేర్చిరాయగా ఏర్పడే పదం
(1) శబ్ద పల్లవం
(2) నామ పల్లవం
(3) క్రియా పల్లవం
(4) పద పల్లవం

**68.** "అన్నన్న, ఓరోరీ, అడిగడిగి, అయ్యయ్యో" మున్నగు పదాల్లోని సంధి
(1) అచ్సంధి
(2) ఉత్త్వసంధి
(3) అన్నాది సంధి
(4) ఆమ్రేడిత సంధి

**69.** పాదాంతంలో లేదా పంక్తి చివరల్లో ఒకే ఉచ్చారణతో ముగిసే పదాలు లేదా అక్షరాలు ఉంటే ఆ అలంకారం
(1) అంత్యానుప్రాసాలంకారం
(2) పాదాంతాలంకారం
(3) ప్రాసాలంకారం
(4) ప్రాసాదాలంకారం

**70.** రాయప్రోలు సుబ్బారావు రాసిన పద్య రూపంలోని లక్షణ గ్రంథం
(1) ఆంధ్రావని
(2) మాధురీ దర్శనం
(3) వనమాల
(4) జడ కుచ్చులు

**71.** జయించాలని చేసే యాత్ర
(1) విజ్ఞాన యాత్ర
(2) విహార యాత్ర
(3) జైత్ర యాత్ర
(4) రథ యాత్ర

**72.** లయకు ప్రాధాన్యత ఇస్తూ మాత్రా ఛందస్సులో సాగే రచన
(1) పద్యం
(2) వచనం
(3) గేయం
(4) గద్యం

**73.** రెండు సామాన్య వాక్యాలు కల్సి ఒక సంయుక్త వాక్యంగా ఏర్పడుతుంటే జరిగేది
(1) రెండు విశేషణాల్లో ఒకటి లోపించడం
(2) రెండు నామ పదాల్లో ఒకటి లోపించడం
(3) రెండు విభక్తుల్లో ఒకటి లోపించడం
(4) రెండింటిలో ఒకటి లోపించడం

**74.** నన్నయకు గల బిరుదులు
(1) ఆదికవి వాగనుశాసనుడు
(2) శబ్దశాసనుడు, మలికవి
(3) ఆదికవి, రాజకవి
(4) ఆద్య రచయిత – కవిచింతామణి

**75.** వట్టికోట ఆళ్వారుస్వామి రాసిన ప్రజాదరణ పొందిన నవలలు
(1) కృషీవలుడు – సైనికుడు
(2) జైలులోపలి – జైలు వెలుపల
(3) మట్టి మనిషి – తెలంగాణ
(4) ప్రజల మనిషి – గంగు

76. ఇతరుల కోసం పాటుపడుతూ జీవించే మనిషి సమాజంలో గౌరవం పొందుతాడని చెప్పే సి. నారాయణ రెడ్డిగేయం
(1) తెలుగు గజళ్ళు
(2) విశ్వంభర
(3) ప్రపంచ పదులు
(4) జీవన భాష్యం

77. 'కట్టు, గిట్టు, బొట్టు, జుట్టు,' వీటిలో భిన్నమైన పదం
(1) గిట్టు
(2) కట్టు
(3) బొట్టు
(4) జుట్టు

78. సూర్యుని రథ సారథియైన వినతకుమారుడు
(1) కర్కోటకుడు
(2) అనూరుడు
(3) గరుడుడు
(4) కశ్యపుడు

79. పాండవుల అజ్ఞాతవాస ఘట్టం వర్ణితమైన భారత భాగం
(1) అరణ్య పర్వం
(2) ఆది పర్వం
(3) విరాట పర్వం
(4) సభా పర్వం

80. 'గ్రాసము, వాసము' అను జంట పదాలకర్థం
(1) గడ్డి – ఇల్లు
(2) గరక – గుడ్డ
(3) తిండి – ఇల్లు
(4) తిండి – గడ్డి

81. 13వ అక్షరానికి యతి చెల్లే వృత్తం
(1) మత్తేభం
(2) చంపకం
(3) ఉత్పలం
(4) శార్దూలం

82. 'తమ్మి విరులు, మర్రిచెట్టు' అను సమాసాలు
(1) సంభావనా పూర్వపద కర్మధారయాలు
(2) విశేషణ పూర్వపద కర్మధారయాలు
(3) విశేషణోత్తరపద కర్మధారయాలు
(4) ఉపమానోత్తరపద కర్మధారయాలు

83. 'గృధము–రాత్రి, ఆశ్చర్యము' అను ప్రకృతి పదాలకు వికృతి రూపాలు
(1) గ్రుధము – రేత్రి – అచ్చరము
(2) గద్ద – రేత్రి – అచ్చెరువు
(3) గద్ద – రాత్రము – హాశ్చర్యము
(4) గిద్ద – రేతిరి – హాచ్చర్యము







84. 'వాక్యాలకు బింబ ప్రతిబింబత్వం' ఉంటే ఆ అలంకారం
(1) బింబాలంకారం
(2) ప్రతి బింబాలంకారం
(3) దృష్టాలంకారం
(4) దృష్టాంతాలంకారం

85. 'ఎదిరించేది, అడ్డగించేది, తిరిగి బంధించేది' అను అర్థాలు కల్గిన పదం
(1) ప్రతిబంధం
(2) ప్రత్యారోపం
(3) ప్రతిబంధకం
(4) ప్రత్యాలంబం

86. భారత సంతతికి చెందిన అమెరికా అంతరిక్ష పరిశోధకురాలు
(1) సునీతా రాధకృష్ణ
(2) సునీతా విలియమ్స్
(3) సునీతా జూలీ
(4) సునీతా శ్యాంసన్

87. ఒక వస్తువు స్వభావాన్ని లేదా ధర్మాన్ని, నిత్య సత్యాలను తెలిపే క్రియలు
(1) చేదర్థక క్రియలు
(2) క్త్వార్థక క్రియలు
(3) వర్తమాన క్రియలు
(4) తద్ధర్మ క్రియలు

88. ధనంకన్నా గుణం ముఖ్యమని, మానవీయ సంబంధాలు ఉన్నతమైనవని, వివాహ సంప్రదాయాలను వివరించే 'సీతక్క పెండ్లి' అను కథను రాసినవారు
(1) పి. యశోదా రెడ్డి
(2) యశోదా రెడ్డి
(3) సి. యశోదా రెడ్డి
(4) భానుమతీ రామకృష్ణ

89. కాళోజీ రాసిన 'జీవన గీతి' కి మాతృక
(1) అమ్జద్ రాసిన రుబాయిలు
(2) ఖలీల్ జిబ్రాన్ రాసిన 'ద ప్రాఫెట్'
(3) అన్నమయ్య రాసిన సంకీర్తనలు
(4) కాళిదాసు రాసిన మేఘ సందేశం

90. ఆత్మకథల్లో ఉండే కథన రూపం
(1) ద్వితీయ పురుష కథనం
(2) ప్రథమ పురుష కథనం
(3) ఉత్తమ పురుష కథనం
(4) మధ్యమ పురుష కథనం

Space for Rough Work



[Turn Over

NTSE (TT)

## PART – III

### APTITUDE TEST (Q. Nos. 91 to 180)

**Max. Marks – 90** 100 from 2015 onwords

Note :


i. Subjects, Questions Sl. No. and Marks allotted :

| | | | |
|---|---|---|---|
| 1. | Physics | 91 to 102 Questions | 12 Marks +1 |
| 2. | Chemistry | 103 to 113 Questions | 11 Marks +2 |
| 3. | Biology | 114 to 125 Questions | 12 Marks +2 |
| 4. | Mathematics | 126 to 145 Questions | 20 Marks |
| 5. | History | 146 to 155 Questions | 10 Marks +5 |
| 6. | Geography | 156 to 165 Questions | 10 Marks +5 |
| 7. | Political Science | 166 to 175 Questions | 10 Marks -05 |
| 8. | Economics | 176 to 180 Questions | 05 Marks |

ii. **SHADE** the circle having the correct alternative in the OMR Sheet provided, from among the ones given against the corresponding question in the Question Paper Booklet. For shading the circles, use **HB Pencil**.

## భౌతిక శాస్త్రము (PHYSICS)

91. ఒక వలయాన్ని పటంలో చూపబడింది. స్విచ్ "S" ను మూసినట్లయితే, అమ్మీటరు చూపు రీడింగు




(1) మారదు
(2) పెరుగుతుంది
(3) తగ్గుతుంది
(4) తగ్గవచ్చు లేదా పెరగవచ్చు

92. స్థిరవడితో చలించే కణానికి వీలున్న మార్గాలను గూర్చి నలుగురు విద్యార్థులు చర్చిస్తున్నారు. క్రింది పట్టికలో చర్చ యొక్క ఫలితాల కోసం చూడండి.


| పేరు | వీలున్న మార్గం లేదా మార్గాలు |
|---|---|
| ఆనంద్ | ఎటువంటి మార్గమైన |
| శ్రీను | సరళరేఖ, వృత్తం, హెలిక్స్(Helix) |
| కృష్ణ | సరళరేఖ |
| సోమేష్ | సరళరేఖ, వృత్తం |

ఎవరు సరియైన సమాధానం ఇచ్చారు ? కణం పై పని చేసే బలాలు కాలం పై ఆధారపడదని భావించండి.

(1) శ్రీను (2) ఆనంద్
(3) సోమేష్ (4) కృష్ణ

93. ఒకే ద్రవ్యరాశి మరియు ఒకే వ్యాసార్థం గల రెండు గ్రహాలు A మరియు B లను పటంలో చూపబడ్డవి. గ్రహాల్లో గల పదార్థాల సాంద్రతలు $\rho_1$ మరియు $\rho_2$ మరియు $\rho_1 > \rho_2$.

A మరియు B గ్రహాల ఉపరితలాల పై గురుత్వ త్వరణ విలువలు వరుసగా $g_A$ మరియు $g_B$ అయితే





(1) ఇచ్చిన సమాచారం సరిపోదు
(2) $g_A < g_B$
(3) $g_A > g_B$
(4) $g_A = g_B$

94. ఒక ఎలక్ట్రిక్ స్టవ్ 1 kg నీటిని పూర్తిగా మరిగించడానికి 2 నిమిషాలు సమయం తీసుకుంది మరియు మరొక స్టవ్ 1 kg నీటిని పూర్తిగా మరిగించటానికి 3 నిమిషాలు సమయం తీసుకుంది. రెండు ఎలక్ట్రిక్ స్టవ్‌లు ఒక వోల్టేజి కొరకు తయారు చేయబడ్డవి. ఆ రెండు ఎలక్ట్రిక్ స్టవ్‌లను సమాంతరంగా కలిపితే, 1 kg నీటిని పూర్తిగా మరిగించటానికి పట్టే సమయం

(1) 1.2 నిమిషాలు
(2) 5 నిమిషాలు
(3) 2.4 నిమిషాలు
(4) 1 నిమిషం

**95.** పటంలో చూపినట్లు, బరువులేని ఒక కప్పీని స్ప్రింగ్ త్రాసు 'S' సహాయంతో వ్రేలాడదీసారు. కప్పీ 'P' గుండా పంపిన తీగ వ్యతిరేక చివర్లలో 7 kg, 3 kg ల ద్రవ్యరాశులను కట్టారు. స్ప్రింగ్ త్రాసు రీడింగు





(1) 10 kg లకు సమానం
(2) 10 kg ల కంటే తక్కువ
(3) 10 kg ల కంటే ఎక్కువ
(4) 4 kg లకు సమానం

**96.** 10 m/s వడితో నిట్టనిలువగా పైకి చలించే బెలూన్ భూ ఉపరితలం నుండి 15 m ఎత్తు వద్ద ఉన్నప్పుడు దాని నుండి ఒక చిన్న బంతిని జారవిడిచారు. గాలి నిరోధక బలాన్ని విస్మరించండి మరియు $g = 10\ m/s^2$ గా తీసుకోండి. కింది వాటిలో ప్రస్తుత సందర్భానికి సరికానిది ఏది ?


(1) 3 s లో బంతి భూమిని చేరును
(2) బంతి ప్రయాణించిన దూరం 25 m
(3) బంతి సరాసరి వేగ పరిమాణం 8.33 m/s
(4) బెలూన్ నుండి బంతిని జారవిడిచినపుడు, అది ఆ సమయం వద్ద 10 m/s వడితో పైకి చలించును

**97.** రెండు తీగచుట్లు $C_1$ మరియు $C_2$ లను పటంలో చూపినట్లు సహాక్షంగా ఏర్పాటు చేసారు. '$C_2$' తీగచుట్ట చివరకు అమ్మీటరు A కు సంధానం చేశారు. తీగచుట్ట $C_1$ గుండా పంపే విద్యుత్ ప్రవాహం, కాలానికి అనులోమానుపాతంలో వుంది. తీగచుట్ట $C_1$ వల్ల జనించే అయస్కాంత క్షేత్ర ప్రేరణ దానిలో ప్రవహించే విద్యుత్ ప్రవాహానికి అనులోమానుపాతంలో ఉంటే, తీగచుట్ట $C_2$ గుండా ప్రవహించే ప్రేరిత విద్యుత్




(1) శూన్యం
(2) కాలంతో పాటు పెరుగుతుంది
(3) స్థిరం
(4) కాలంతో పాటు తగ్గుతుంది

**98.** పటంలో చూపిన విధంగా $n_2$ వక్రీభవనగుణకం గల ద్రవాన్ని పుటాకార – కుంభాకారకటక పుటాకారితలం పై పోసారు. కటకం యొక్క కుంభాకార, పుటాకార వక్రతలాల వ్యాసార్థాలు వరుసగా $R_1$ మరియు $R_2$ మరియు $R_1 = 2R_2$. కటక పదార్థ వక్రీభవనగుణకం $n_1$. ఏ జత $n_1$ మరియు $n_2$ విలువలకు, వ్యవస్థ అపసరణకటకంగా పనిచేస్తుంది ?





(1) $n_1 = 1.2$ మరియు $n_2 = 1.8$
(2) $n_1 = 1.63$ మరియు $n_2 = 1.35$
(3) $n_1 = 1.56$ మరియు $n_2 = 1.33$
(4) $n_1 = 1.7$ మరియు $n_2 = 1.33$





**99.** ఒక తీగ ఒక చివర $m_1$ ద్రవ్యరాశి గల బెండు ముక్కను, రెండవ చివర $m_2$ ద్రవ్యరాశి గల స్టీలు బంతిని కట్టారు. ఈ మొత్తం వ్యవస్థను పటంలో చూపినట్లు '$\sigma$' సాంద్రత గల ద్రవంలో ఉంచారు. బెండు, స్టీలు సాంద్రతలు వరుసగా $\rho_1$, $\rho_2$. క్రింది వాటిలో సరికానిది ఏది ?





(1) వ్యవస్థ సమతా స్థితిలో ఉన్నప్పుడు, తీగలో తన్యత $T = m_2 g\left(1 - \frac{\sigma}{\rho_2}\right)$
(2) $(m_1 + m_2)\ \rho_1 \rho_2 < (m_1 \rho_2 + m_2 \rho_1)(\sigma)$ అయితే, బెండు ముక్క ద్రవంలో పూర్తిగా మునుగుతుంది.
(3) వ్యవస్థ సమతాస్థితిలో ఉన్నప్పుడు, ద్రవంలో మునిగివున్న బెండు పరిమాణం $\frac{m_1}{\sigma} + \frac{m_2}{\sigma}\left(1 - \frac{\sigma}{\rho_2}\right)$ కు సమానం.
(4) $T > m_1 g\left(\frac{\sigma}{\rho_1} - 1\right)$ అయితే వ్యవస్థ ద్రవంలో మునిగిపోతుంది.

**100.** ఒక పాత్రలో $0^\circ C$ వద్ద గల 10 gr ల మంచును, మరొక పాత్రలో $0^\circ C$ వద్ద గల 100 gr ల నీటిని తీసుకొని, వాటిని ఒక గదిలో వ్రేలాడదీసారు. 15 నిమిషాల తర్వాత, నీటి ఉష్ణోగ్రత $2^\circ C$ కు పెరిగింది. మంచు పూర్తిగా నీరుగా మారటానికి పట్టే సమయం


(1) 1 గంట (2) ½ గంట
(3) 1 ½ గంటలు (4) 2 గంటలు

**101.** పటంలో చూపినట్లు నునుపైన మార్గం పై గల "A" బిందువు నుండి ఒక కణాన్ని వదిలినారు. $h = 3R$ అయితే B వద్ద మార్గం కణంపై ప్రయోగించే అభిలంబ బలం




(1) $\frac{mg}{2}$ (2) $\frac{3mg}{2}$
(3) mg (4) 2·mg

**102.** $45^\circ$ కోణం ఉండేట్లు వెడ్జ్ ఆకృతిలోనికి ఒక వస్తువును తయారు చేసారు. పటంను పరిశీలించండి m ద్రవ్యరాశి గల బుల్లెట్ క్షితిజ సమాంతరంగా $v_0 = \sqrt{2}\ m/s$ వడితో చలిస్తూ $M = 2m$ ద్రవ్యరాశి గల వెడ్జ్‌ను ఢీ కొన్నది. ఈ అభిఘాతం వల్ల బంతి లంబ దిశలో ఎగిరింది. క్షితిజ సమాంతరతలానికి, వెడ్జ్‌ల మధ్య ఘర్షణను విస్మరించండి. అభిఘాతం తర్వాత క్షణంలో, ఆ బంతి వడి ___________




(1) 0.5 m/s
(2) 2 m/s
(3) $\sqrt{2}$ m/s
(4) 1 m/s

## రసాయన శాస్త్రము (CHEMISTRY)

**103.** స్కాండియం ($Z = 21$) లో 19వ ఎలక్ట్రాన్ యొక్క క్వాంటం సంఖ్యల విలువలు వరుసగా

(1) $n = 4 ; l = 0 ; m = 0 ; m_s = +1/2$

(2) $n = 4 ; l = 1 ; m = 0 ; m_s = +1/2$

(3) $n = 4 ; l = 2 ; m = 1 ; m_s = +1/2$

(4) $n = 4 ; l = 3 ; m = 2 ; m_s = +1/2$

**104.** మెగ్నీషియం యొక్క మొదటి మరియు రెండవ ఆయనీకరణ శక్మ విలువలు వరుసగా 7.646 eV మరియు 15.035 eV. $12 \times 10^{-3}$ g ల మెగ్నీషియం ఆవిరిలో గల మెగ్నీషియం పరమాణువులు పూర్తిగా $Mg^{2+}$ ఆయాన్లుగా మారడానికి కావలసిన శక్తి విలువ (కిలో జౌళ్ళలో) – [$1 eV\ atom^{-1} = 96.5\ kJmol^{-1}$ గా తీసుకోండి]

(1) 2.0

(2) 1.5

(3) 1.1

(4) 0.5

**105.** క్రింది వాటిలో సమయోజనీయ, ఆయానిక, సమన్వయ సమయోజనీయ బంధాలను కల్గి ఉన్నది

(1) $HCl$

(2) $NH_4Cl$

(3) $Cl_2$

(4) $CH_4$

**106.** $Mg + CuO \longrightarrow MgO + Cu$ పైన ఇచ్చిన సమీకరణానికి సంబంధించి, ఈ క్రింద ఇచ్చిన వాక్యాల్లో సరికానిది

(1) $CuO$ క్షయకరణం చెందినది

(2) $Mg$ ఆక్సీకరణం చెందినది

(3) $CuO$ ఆక్సీకరణం చెందినది

(4) ఇది ఒక రెడాక్స్ చర్య

**107.** $CH_3 - C \equiv N$ లో ఎన్ని '$\sigma$' సిగ్మా బంధాలు గలవు ?

(1) 4 (2) 3

(3) 2 (4) 5

**108.**

$$CH_3\,CH_2 - CH_2 - \underset{\displaystyle |\atop \displaystyle CH = CH_2}{CH} - CH_2\,CH_2\,CH_3$$

యొక్క IUPAC నామము

(1) 4 – ఇథిలీన్ – 1 – హెప్టీన్

(2) 3 – ప్రొపైల్ – హెక్స్ – 1 – ఈన్

(3) 4 – ప్రొపైల్ – హెక్స్ – 6 – ఈన్

(4) 3 – ప్రొపైల్ – 1 – హెప్టీన్

**109.** $Ca^{2+}$ ఎన్నెన్ని ప్రోటాన్లు, ఎలక్ట్రాన్లను కల్గి వున్నది ?

(1) 20 ప్రోటానులు ; 20 ఎలక్ట్రానులు

(2) 20 ప్రోటానులు ; 22 ఎలక్ట్రానులు

(3) 18 ప్రోటానులు ; 18 ఎలక్ట్రానులు

(4) 20 ప్రోటానులు ; 18 ఎలక్ట్రానులు





**110.** పౌనఃపున్యం $2 \times 10^{-14}\ S^{-1}$ గల వికిరణపు తరంగదైర్ఘ్యం ఎంత ? $3 \times 10^8$ m/s ను కాంతి వేగంగా తీసుకోండి.

(1) $1.5 \times 10^{+6}$ m

(2) $1.8 \times 10^{-6}$ m

(3) $1.2 \times 10^{6}$ m

(4) $1.5 \times 10^{-6}$ m

**111.** 'X' అనే మూలకం యొక్క ఎలక్ట్రాన్ విన్యాసం $(n-2)\,s^2\,(n-1)\,s^2\,(n-1)p^6\,ns^2\,np^5$. $n = 3$ అయితే, నవీన ఆవర్తన పట్టికలో మూలకం X ని ఉంచు స్థానం

(1) 7 వ గ్రూపు, 3 వ పీరియడ్

(2) 17 వ గ్రూపు, 3 వ పీరియడ్

(3) 17 వ గ్రూపు, 5 వ పీరియడ్

(4) 3 వ గ్రూపు, 3 వ పీరియడ్

**112.** ఎన్ని మోలుల ఎలక్ట్రానులు, 1 kg భారాన్ని తూకుతాయి ? ఎలక్ట్రాన్ ద్రవ్యరాశి $= 9.108 \times 10^{-31}$ kg

అవగాడ్రో సంఖ్య $= 6.023 \times 10^{23}$.

(1) $\dfrac{1}{9.108 \times 6.023} \times 10^{8}$

(2) $6.023 \times 10^{23}$

(3) $\dfrac{1}{9.108} \times 10^{31}$

(4) $\dfrac{6.023}{9.108} \times 10^{54}$

**113.** కింది వాటిలో ఏ ఆక్సైడ్ యొక్క జలద్రావణం ఫినాప్తలీన్ సూచికతో గులాబీ (pink) రంగునిస్తుంది ?

(1) $N_2O$

(2) $NO$

(3) $CaO$

(4) $CO_2$

## జీవశాస్త్రము (BIOLOGY)

114. వృక్ష కణాలు జంతు కణాలకంటే ఎక్కువగా వాటి పరిసరాలలోని యాంత్రిక మార్పులని తట్టుకోవడానికి గల కారణం వాటిలోని ________

(1) కణకవచం

(2) ప్లాస్మా త్వచం

(3) పత్రహరితము

(4) వేరు వ్యవస్థ

115. కేంద్రకము లేని నిజ కేంద్రక కణాలు ________

a) ఎర్ర రక్త కణాలు

b) స్లైమ్ మోల్డ్‌లు

c) పోషక కణాలు (మొక్కలలో)

d) తెల్ల రక్త కణాలు

(1) a) and b)

(2) b) and c)

(3) a) and c)

(4) d) and a)

116. కణజాలాల అధ్యయనాన్ని ________ అంటారు.

(1) సైటాలజీ

(2) పాథాలజీ

(3) టిష్యాలజీ

(4) హిస్టాలజీ

117. పత్రహరితములోని మూలకము ________

(1) ఐరన్

(2) మెగ్నీషియం

(3) మ్యాంగనీస్

(4) కాపర్

118. జంతువుల శరీరం లోపల, బయట రక్షణ కల్పించే కణజాలం ________

(1) ఉపకళా కణజాలం

(2) నాడీ కణజాలం

(3) కండర కణజాలం

(4) సంయోజక కణజాలం

119. పారామీషియంలో ఆహారం ________ ద్వారా శరీరంలోనికి ప్రవేశిస్తుంది.

(1) నోరు

(2) మిథ్యాపాదాలు

(3) శైలికలు

(4) కణముఖం

120. మానవ ఆహారనాళంలోని అతి పెద్ద భాగం ________

(1) ఆహార వాహిక

(2) చిన్న ప్రేగు

(3) పెద్ద ప్రేగు

(4) జీర్ణాశయం





121. ప్రోటీన్ల లోపం వలన కలిగే ఈ వ్యాధిలో ముఖం, కాళ్ళు, చేతులు ఉబ్బి ఉంటాయి

(1) క్వాషియార్కర్

(2) మెరాస్మస్

(3) రికెట్స్

(4) పెల్లెగ్రా

122. శ్వాస క్రియలో వాయు మార్పిడి ________ ద్వారా జరుగుతుంది.

(1) వాయుకోశ గోణులు

(2) గ్రసని

(3) వాయునాళం

(4) నాసికా కుహరం

123. మెటానెఫ్రీడియా అనునవి ________ లోని విసర్జక అవయవాలు

(1) సరీసృపాలు

(2) ఆర్థ్రోపోడ్లు

(3) అనిలిడ్లు

(4) మొలస్కన్లు

124. స్కోపోలమిన్ అను మత్తు మందు ________ నుండి ఉత్పత్తి అవుతుంది

(1) వేప

(2) గులాబీ

(3) ఉమ్మెత్త

(4) పొగాకు

125. మూత్ర విసర్జనని ప్రభావితం చేయు హార్మోను ________

(1) అడ్రినలిన్

(2) వాసోప్రెస్సిన్

(3) ఈస్ట్రోజెన్

(4) థైరాక్సిన్

## గణితం (MATHEMATICS)

126. త్రిభుజము ABC లో $\angle C = 90^\circ$.

$\sin A = \frac{2}{3}$ అయితే tanB యొక్క విలువ ఎంత ?

(1) $\frac{3}{5}$ (2) $\frac{\sqrt{5}}{3}$

(3) $\frac{2}{\sqrt{5}}$ (4) $\frac{\sqrt{5}}{2}$

127. ఈ క్రింది వాటిలో చిన్నది ఏది ?

(1) $10 - 3\sqrt{11}$

(2) $3\sqrt{11} - 10$

(3) $51 - 10\sqrt{26}$

(4) $18 - 5\sqrt{13}$

128. $x = 9ab$ లో $a = 8888.....8$ 2014 సార్లు, $b = 5555....5$ 2014 సార్లు, a, bలు ధన పూర్ణ సంఖ్యలు. అయినచో x లోని అంకెల మొత్తము ఎంత ?

(1) 9000 (2) 18135

(3) 18000 (4) 8585

129. $a^2 + b^2 + 2c^2 - 4a + 2c - 2bc + 5 = 0$ అయితే $a + b - c$ విలువ ఎంత ?

(1) 1

(2) 2

(3) –1

(4) –2

130. a మరియు b లు నాలుగు అంకెల సంఖ్యలు. $a > b$. a లోని అంకెలను కుడి నుంచి ఎడమ వైపుకు రాయగా b ఏర్పడుతుంది. $\frac{a+b}{5} = \frac{b-1}{2}$ అయినచో b విలువ ఎంత ?

(1) 2003 (2) 1002

(3) 2005 (4) 2015

131. $\frac{(10^4+324)(22^4+324)(34^4+324)(46^4+324)(58^4+324)}{(4^4+324)(16^4+324)(28^4+324)(40^4+324)(52^4+324)}$ విలువ ఎంత ?

(1) 324 (2) 400

(3) 373 (4) 1024

132. $x = 0.123456789101112.........998999$. దశాంశ స్థానము తరువాత 1 నుండి 999 వరకు సంఖ్యలు వరుసగా రాయబడ్డాయి. అయినచో దశాంశ స్థానము నుండి కుడివైపుకు గల 2014 అంకె ఎంత ?

(1) 7 (2) 6

(3) 5 (4) 9

133. ABC ఒక లంబ కోణ త్రిభుజము. $\underline{|B} = 90^\circ$. AC యొక్క మధ్య బిందువు M.

$BM = \sqrt{117}$ cm AB మరియు BC=30 cm.

అయినచో త్రిభుజ వైశాల్యము ఎంత ?

(1) 96 సెం.మీ$^2$ (2) 108 సెం.మీ$^2$

(3) 114 సెం.మీ$^2$ (4) 125 సెం.మీ$^2$







134. త్రిభుజము ABCలో అంతరవృత్తము BC, CA మరియు AB త్రిభుజ భుజాలను D, E, F ల వద్ద వరుసగా తాకుచున్నది. అంతరవృత్త వ్యాసార్థము 4 యూనిట్లు మరియు BD, CE, AF లు వరుస పూర్ణసంఖ్యలు అయినచో త్రిభుజ భుజాల కొలతలు

(1) 13, 14, 15 (2) 6, 8, 10

(3) 3, 4, 5 (4) 5, 12, 13

135. ఒక నిరూపకతలములో బిందువులు $A_0, A_1, A_2, A_3, \ldots A_n$ లు ఈ విధముగా నిర్వచింపబడ్డాయి. $A_0$ మూల బిందువు. $A_1$ (3, 4) $A_2$ మూలబిందువు ఆధారముగా $A_1$ యొక్క ప్రతిబింబము. $k \geq 3$ విలువలకు $A_k$, $A_{k-2}$ బిందువు ఆధారముగా $A_{k-1}$ బిందువు యొక్క ప్రతిబింబము. అయినచో $\overline{A_0A_7}$ రేఖాఖండము యొక్క పొడవు ఎంత ?

(1) 100

(2) 215

(3) 125

(4) 251

136.


$$\frac{(2014^2 - 2020)(2014^2 + 4028 - 3)(2015)}{(2011)(2013)(2016)(2017)}$$

విలువ ఎంత ?

(1) 2014 (2) 2015

(3) 2016 (4) 2017

137. పటములో చూపిన విధముగా త్రిభుజము ABC అంతరములో మూడు శీర్షములు గుండా గీచిన రేఖలు ఒకే బిందువు వద్ద ఖండించుకొంటూ త్రిభుజమును 6 చిన్న త్రిభుజములుగా విభజించాడు. 6 త్రిభుజములలో 4 త్రిభుజాల వైశాల్యములు పటములో చూపబడినవి. అయిన మొత్తము త్రిభుజ వైశాల్యము ఎంత ?




(1) 315 (2) 240

(3) 275 (4) 185

138. $\alpha, \beta$ కోణములు మొదటి పాదములోని కోణములు $\tan\alpha = \frac{1}{7}$, $\sin\beta = \frac{1}{\sqrt{10}}$ అయినచో $\alpha + 2\beta$ విలువ ఎంత ?

(1) 0° (2) 45°


(3) 60° (4) 90°

139. నిరూపకతలములో (0, 0), (0, 8) మరియు (4, 6) బిందువులకు సమాన దూరములోనున్న బిందువు నిరూపకములు

(1) $\left(\frac{1}{2}, -4\right)$ (2) $\left(\frac{-1}{2}, 4\right)$

(3) $\left(\frac{1}{2}, 4\right)$ (4) $\left(\frac{-1}{2}, -4\right)$

140. ABC, అధిక కోణ త్రిభుజము AM = MB, MD ⊥ BC, EC ⊥ BC. త్రిభుజము ABC యొక్క వైశాల్యము 24 యూనిట్లు అయితే త్రిభుజము BED యొక్క వైశాల్యము ఎంత ?




(1) 9
(2) 12
(3) 15
(4) 18

141. $p(x) = x^2 + bx + c$, b మరియు c లు పూర్ణ సంఖ్యలు. $x^4 + 6x^2 + 25$ మరియు $3x^4 + 4x^2 + 28x + 5$ లకు ఉమ్మడి కారణాంకము p(x) అయితే p(1) విలువ ఎంత ?

(1) 0 (2) 1
(3) 2 (4) 4


142. ఒక చతుర్భుజము ABCD వృత్తములో అంతర్లిఖించబడినది. AB భుజము B నుండి E వరకు పొడిగించబడింది. $\angle BAD = 92^\circ$ మరియు $\angle ADC = 68^\circ$ అయినచో $\angle EBC$ విలువ ఎంత ?

(1) 66° (2) 68°
(3) 70° (4) 92°

143. $x^2 + x + 1 = 0$, అయితే $\left(x^3 + \frac{1}{x^3}\right)^3$ విలువ ఎంత ?

(1) –8
(2) –1
(3) 0
(4) 1

144. 'O' వృత్త కేంద్రము. TA, TB లు స్పర్శరేఖలు, వృత్త జ్యా AB, OT ను C వద్ద ఖండిస్తుంది. $\frac{1}{OA^2} + \frac{1}{TA^2} = \frac{1}{36}$ అయినచో AB విలువ ఎంత ?




(1) 10 (2) 12
(3) 14 (4) 8

145. $\left(1 + 2x - x^2\right)^4$ విస్తరణలో $x^7$ యొక్క గుణకము ఎంత ?

(1) –8
(2) 12
(3) 6
(4) –12







## చరిత్ర (HISTORY)

146. "కొమరం భీం" మరణానంతరం గిరిజన ప్రజల జీవన విధానాన్ని అధ్యయనం చేయడానికి నిజాం ప్రభుత్వం ఎవరిని నియమించింది ?

(1) ఫ్యూరర్ హేమండ్‌డార్ఫ్
(2) బేగం రుకయ్యా సకావత్ హుస్సేన్
(3) చందు మెనన్
(4) రామశంకర్ రే

147. క్రింది వానిలో సరైనది కానిది గుర్తించండి

(1) ది స్పిరిట్ ఆఫ్ లాస్ – మాంటెస్క్యూ
(2) భీతావహ పరిపాలన – మాక్సిమిలియన్ రాబిస్పియర్
(3) సోషియల్ కాంట్రాక్ట్ – రూసో సిద్ధాంతం
(4) ఫ్రెంచి విప్లవం – జులై 4, 1789

148. క్రింది వానిలో సరైనది కానిది గుర్తించండి

(1) రిచ్‌స్టాగ్ – జర్మన్ పార్లమెంట్
(2) డ్యూమ – రష్యా పార్లమెంట్
(3) డైట్ – ఫ్రాన్స్ పార్లమెంట్
(4) పైవన్నీ

149. ఇండియన్ ఫారెస్ట్ సర్వీస్‌ను ఎప్పుడు ప్రారంభించారు ?

(1) 1864
(2) 1972
(3) 1905
(4) 1988

150. క్రింది వానిలో సరైనది గుర్తించండి

(1) హంబుల్డన్ – ప్రపంచంలోని మొదటి క్రికెట్ క్లబ్
(2) దుబాయ్ – ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ ప్రధాన కార్యాలయం
(3) MCC - మరిల్‌బోన్ క్రికెట్ క్లబ్
(4) పైవన్నీ

151. మలయాళంలో మొదటి నవల అయిన ఇందులేఖను రచించినది

(1) నారాయణ గురు
(2) సహదరన్
(3) చందు మెనన్
(4) శ్రీనివాస్ దాస్

**152.** క్రింది వానిలో తప్పుగా పేర్కొన్న దానిని గుర్తించండి.

(1) మొట్టమొదటి అచ్చు యంత్రాన్ని గుటెన్‌బర్గ్ అభివృద్ధి చేశాడు

(2) మొదటి అచ్చు యంత్రాన్ని జర్మనిలోని స్ట్రాస్‌బర్గ్‌లో ప్రారంభించాడు

(3) అతడు ముద్రించిన మొదటి పుస్తకం 'ది బైబల్'

(4) అతడు ముద్రించిన రెండవ పుస్తకం 'ది ప్రిన్స్'

**153.** "ఐర్లాండ్‌లో ఆలుగడ్డల కరువు" సంభవించినది ఎప్పుడు ?

(1) 1845 to 1849

(2) 1863 to 1867

(3) 1858 to 1863

(4) 1929 to 1934

**154.** క్రింది వానిలో తప్పుగా జతపరచబడినది గుర్తించండి

(1) 1929 - లాహోర్ కాంగ్రెస్, పూర్ణస్వరాజ్ తీర్మానాన్ని కాంగ్రెస్ ప్రకటించింది

(2) 1930 - 'డిప్రెస్డ్ క్లాసెస్ అసోసియేషన్' అంబేద్కర్ ప్రారంభించాడు

(3) 1930 - గాంధీజీ శాసనోల్లంఘన ఉద్యమాన్ని ప్రారంభించాడు

(4) 1931 - మొదటి రౌండ్ టేబుల్ సమావేశం

**155.** సన్‌యట్ సేన్ భావజాలం ఆధారంగా ప్రారంభించబడిన పార్టీ

(1) కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ చైనా

(2) గుమింగ్‌డాంగ్

(3) చైనా లిబరేషన్ పార్టీ

(4) సోషియలిస్ట్ పార్టీ







## భూగోళ శాస్త్రం (GEOGRAPHY)

**156.** "వనరులు అనేవి మానవుడి యొక్క అవసరాలను తీర్చునవే కాని అత్యాశను కాదు" –వనరుల సంరక్షణకు సంబంధించి పైన చెప్పిన అభిప్రాయాన్ని పేర్కొన్నది ఎవరు ?

(1) మాల్థస్

(2) సుందర్‌లాల్ బహుగుణ

(3) మేధా పాట్కర్

(4) ఎం.కె. గాంధి

**157.** "ఇంటర్‌నేషనల్ యూనియన్ ఫర్ కన్జర్వేషన్ ఆఫ్ నేచర్ అండ్ నేచురల్ రిసోర్సస్" (IUCN) వారి ప్రకారం క్రింది వానిలో ప్రమాదంలో (vulnerable) ఉన్న జాబితాలోని జీవులు ఏవి ?

(1) ఆసియాటిక్ ఎలిఫెంట్

(2) ఇండియన్ రైనో

(3) పింక్ హెడ్ డక్

(4) బ్రౌన్ బేర్

**158.** క్రింది వానిలో సరిగా జతపరచబడినది ఏది ?

(1) మెట్టూరు – పెరియార్

(2) సలాల్ ప్రాజెక్ట్ – రావి

(3) ప్రవర – గోదావరి

(4) రిహాంద్ – చంబల్

**159.** క్రింది వానిలో సరిగా జతపరచబడినది ఏది ?

(1) లడాంగ్ – ఇండోనేషియా

(2) పోడు – ఆంధ్రప్రదేశ్

(3) రోక – బ్రెజిల్

(4) షైవన్నీ

**160.** మొదటగా కాఫీ పంట సాగు చేయబడిన ప్రాంతం

(1) షెవరాయ్ కొండలు

(2) పాల కొండలు

(3) జవ్వాది కొండలు

(4) బాబా బుడాన్ కొండలు

**161.** 70% వరకు ఇనుమును కల్గిన నాణ్యమైన ముడి ఇనుము ధాతువు ఏది ?

(1) హెమటైట్

(2) మాగ్నటైట్

(3) లిమొనైట్

(4) గోథైట్

**162.** తూర్పు, పశ్చిమ కారిడార్‌ను కలిపే చిట్ట చివరి ప్రాంతాలు ఏవి ?

(1) ముంబై మరియు నాగ్‌పూర్

(2) ముంబై మరియు కోల్కత్తా

(3) సిల్చార్ మరియు పోర్‌బందర్

(4) నాగ్‌పూర్ మరియు సిలిగుడి

**163.** పశ్చిమ కనుమలలో గల ఎత్తైన పర్వత శిఖరం

(1) అనైముడి

(2) దొడబెట్ట

(3) మహేంద్రగిరి

(4) కాశీ

**164.** "జనాభా పెరుగుదల పరిమాణం" అనగా

(1) ఒక ప్రదేశం యొక్క మొత్తం జనాభా

(2) ప్రతి సంవత్సరానికి జత అవుతున్న జనాభా

(3) జనాభా పెరుగుదల రేటు

(4) ప్రతి 1000 మంది పురుషులకు గల స్త్రీల సంఖ్య

**165.** 2001 జనాభా లెక్కల ప్రకారం భారతదేశ జన సాంద్రత

(1) 257

(2) 275

(3) 340

(4) 324

## రాజనీతి శాస్త్రము (POLITICAL SCIENCE)

**166.** భారతదేశానికి సమాఖ్య వ్యవస్థను రూపొందించిన మొదటి బ్రిటీషు ప్రభుత్వ చట్టం ఏది ?

(1) భారత ప్రభుత్వ చట్టం, 1919

(2) భారత ప్రభుత్వ చట్టం, 1935

(3) భారత శాసన సభల చట్టం, 1909

(4) భారత స్వాతంత్ర్య చట్టం, 1947

**167.** భారత రాజ్యాంగం తయారీలో స్ఫూర్తి పొందిన మరియు అత్యధిక అంశాలను గ్రహించినది

(1) భారత ప్రభుత్వ చట్టం, 1935

(2) ఇంగ్లాండ్ రాజ్యాంగం

(3) అమెరికా దేశ రాజ్యాంగం

(4) కెనడా రాజ్యాంగం

**168.** భారత రాజ్యాంగంలోని ఏ విభాగంలో ప్రాథమిక హక్కులను పొందుపర్చడం జరిగింది ?

(1) 2 వ భాగం

(2) 3 వ భాగం

(3) 4 వ భాగం

(4) 5 వ భాగం

**169.** ఏ రాజ్యాంగ నిబంధన ప్రకారం 3 రకాలు అయిన రాజ్యాంగ సవరణ విధానాలను ప్రవేశ పెట్టారు ?

(1) 326

(2) 356

(3) 368

(4) 370

**170.** భారత రాజ్యాంగాన్ని తయారు చేయటానికి రాజ్యాంగ పరిషత్‌కు అనుమతి ఇచ్చినది.

(1) భారత స్వాతంత్ర్య చట్టం ప్రకారం

(2) 1935 భారత ప్రభుత్వ చట్టం ప్రకారం

(3) 1946 క్యాబినెట్ మిషన్ పథకం ప్రకారం

(4) వేవెల్ పథకం ప్రకారం

**171.** పీడనాన్ని నిరోధించే హక్కు ప్రకారం బాలలను దీని నుండి నిషేధం లభించింది.

(1) కుటుంబపరమైన వ్యాపారంలో 14 సం॥లు వయస్సు నుండి పిల్లలు ఉపాధి పొందవచ్చు

(2) 14 సంవత్సరాల లోపు బాలలను ప్రమాదకరమైన పనులలో పెట్టుకోవడం నిషేధం

(3) 14 సంవత్సరాల లోపు బాలలు కుటుంబ పొలంలో పనిచేయడం నిషేధం

(4) పైవన్నీ చేయడం నుండి





**172.** పార్లమెంట్ అనగా

(1) లోక్ సభ

(2) లోక్‌సభ మరియు రాజ్యసభ

(3) రాజ్యసభ

(4) లోక్‌సభ, రాజ్యసభ మరియు రాష్ట్రపతి

**173.** "న్యాయసేవల అధికార చట్టం ప్రకారం" న్యాయ సహాయం పొందడానికి క్రింది వారిలో ఎవరు అనర్హులు ?

(1) షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగలకు చెందినవారు

(2) మానవ అక్రమ రవాణా బాధితులు, యాచకులు, స్త్రీలు మరియు పిల్లలు

(3) ప్రకృతి వైపరీత్య బాధితులు

(4) రూ. 2,00,000 కంటే తక్కువ సాంవత్సరిక ఆదాయం కలవారు

**174.** "ఆంగ్ సాన్ సూకి" నాయకత్వం వహిస్తున్న పార్టీ ఏది ?

(1) నేషనల్ లీగ్ ఫర్ డెమొక్రసి

(2) జాను–పిఎఫ్

(3) రెవల్యూషనరీ కమాండ్ కౌన్సిల్

(4) మయన్మార్ నేషనలిస్ట్ పార్టీ

**175.** ప్రజాస్వామ్యాన్ని అంచనా వేయటంలో క్రింద ఉన్న వాటిల్లో ఏది వర్తించదు ?

(1) స్వేచ్ఛాయుత ఎన్నికలు

(2) వ్యక్తి గౌరవం

(3) అధిక సంఖ్యాకుల పాలన

(4) చట్టం ముందు అందరు సమానులు

## అర్థశాస్త్రము (ECONOMICS)

**176.** ఐక్యరాజ్య సమితి అభివృద్ధి కార్యక్రమం (UNDP) ప్రచురించిన మానవ అభివృద్ధి నివేదిక దేశాలను దేని ఆధారంగా పోలుస్తుంది ?

(1) ప్రజల విద్యాస్థాయి

(2) తలసరి ఆదాయం

(3) ఆరోగ్య స్థితి

(4) పైవన్నీ

**177.** ఇచ్చిన సంకేతాల ఆధారంగా 'A' జాబితాలోని అంశాలను 'B' జాబితా అంశాలతో జతపరచి సరైన సమాధానాన్ని గుర్తించండి

| A | B |
|---|---|
| A) స్త్రీల ఉద్యోగిత | i) ప్రపంచ బ్యాంక్ |
| B) ప్రపంచ అభివృద్ధి నివేదిక | ii) సగటు ఆదాయం |
| C) విద్యా మరియు ఆరోగ్యం | iii) బీహార్ |
| D) అత్యల్ప తలసరి ఆదాయం | iv) సాంఘిక సూచికలు |
| E) తలసరి ఆదాయం | v) కుటుంబాల ఆదాయం పెరుగుదల |

| | A | B | C | D | E |
|---|---|---|---|---|---|
| (1) | v | i | iv | iii | ii |
| (2) | v | i | iii | ii | iv |
| (3) | i | v | iii | iv | ii |
| (4) | i | iii | ii | iv | v |

**178.** క్రింది వృత్తులకు సంబంధించిన వారిలో సేవారంగానికి చెందని వారిని గుర్తించండి.

(1) మత్స్యకారుడు

(2) పాల విక్రయదారుడు

(3) పూజారి

(4) బ్యాంక్ మేనేజర్

**179.** క్రింది వ్యాఖ్యాలను పరిశీలించండి.

A) ఆర్థికాభివృద్ధి అనునది విస్తృతమైన, అనుసరణీయ భావన. ఆర్థిక వ్యవస్థలో నిర్మాణాత్మక మార్పులను పరిగణిస్తుంది

B) ఆర్థిక వృద్ధి అనేది ఒక పరిమిత భావన. ఆర్థిక వ్యవస్థలోని పరిణామాత్మక అంశాలను పరిగణిస్తుంది

పై వ్యాఖ్యాలలో సరైనది ఏది/ఏవి ?

(1) A మాత్రమే

(2) B మాత్రమే

(3) A, B రెండూ

(4) పైవేవీ కావు

**180.** వాస్తవ జాతీయ ఆదాయం పరిగణించునది

(1) జాతీయ ఆదాయం పెరుగుదల ద్రవ్యోల్బణంతో సర్దుబాటు అగును

(2) జాతీయ ఆదాయం పెరుగుదల జనాభా పెరుగుదల రేటుతో సర్దుబాటు అగును

(3) జాతీయ ఆదాయం పెరుగుదల, తరుగుదల రేటుతో సర్దుబాటు అగును

(4) జాతీయ ఆదాయం పెరుగుదల పొదుపు రేటుతో సర్దుబాటు అగును







Space for Rough Work



[Turn Over